


## ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి.

- లాంగ్ పెండింగ్ కేసులు, ఎబ్.బి.డబ్ల్యూ ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి..
- ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్లో మెళకువలు నేర్చుకోవాలి.
- ప్రజలకు అందుబాటులో ఉంటూ, వివిధ రకాల నేరాల గురించి అవగాహన కల్పించాలి..
- మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన..
- జిల్లా ఎస్పీ. శ్రీ పరితోష్ పంకజ్



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్


శుక్రవారం 22 ఆగస్టు 2025

పేజీలు : 10


## గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి

- ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలపై లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి
- భూ పిర్యాదుల పరిష్కరణ దిశగా చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పర్యవేక్షించాలి
- వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి
- మున్సిపాలిటీ లో శానిటేషన్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- జాతీయ రహదారి డివైడర్ పై మొక్కలు నాటాలి
- అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు




# రైతన్న జర భద్రం



పురుగు మందులు అంటేనే అత్యంత ప్రమాదకరమైనవి. అవి మన శరీరంలోకి వెళ్లినా వాటి వాసన పీల్చిన ఆరోగ్యానికి హానికరమే. పంటలపై పురుగు మందులు పిచికారీ చేయడంలో అవగాహన లేకపోవడం, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పిచికారీ చేసి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. అలాగే అనారోగ్యానికి గురైన రైతులు ఉన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు ప్రతి సీజన్ లో చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం పత్తి, వరి, కంది, ఇతర పంటలలో కలుపు, పురుగు నివారణకు రసాయనిక మందులను పిచికారీ చేస్తున్నారు. పంటకు హాని జరుగుతుందన్న ఏమరుపాటులో రైతులు, వ్యవసాయ కూలీలు వ్యక్తిగత జాగ్రత్తలు మరిచిపోతున్నారు. ప్రాణాంతకమైన రసాయనిక మందుల వినియోగం విషయంలో ఏమరుపాటు వద్దని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. పురుగు మందుల పిచికారీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే మేలని సూచించారు. అవసరమైన పరికరాలు వాడాలి.. పంటలకు పురుగు మందులు వాడడానికి వ్యవసాయ శాఖ సూచించిన స్ప్రేయర్లనే వాడాలి. ముఖ్యంగా పంటలో మొక్కల స్థాయిని బట్టి స్ప్రేయర్లు ఉపయోగించాలి. పత్తిలో హ్యాండ్ స్ప్రేయర్ పవర్ స్ప్రేయర్ల కంటే తైవాన్ స్ప్రేయర్ ద్వారా మొక్కలకు నేరుగా మందు పిచికారీ చేసే వీలుంటుంది. పరిమితికి మించి వద్దు పంటకు ఆశించిన తెగుళ్లు పురుగుల నివారణకు ఇష్టమొచ్చిన మందులు చల్లితే ఉపయోగం ఉండదు. విష తీవ్రతలో తేడా ఉంటుంది. పిచికారీ చేసేటప్పుడు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న అస్వస్థతకు గురవుతారు. వ్యవసాయ శాఖ, శాస్త్ర వేత్తలు ఫెస్టిసైడ్స్ దుకాణాదారులు సూచనలు పాటించాలి. పరిమితికి మించి పంటలకు మందులు పిచికారీ చేస్తే మేలు కన్నా కీడు ఎక్కువగా జరుగుతుంది. జాగ్రత్తలు వహించకుంటే పంటకు మేలు చేసే సాలీడు, అక్షింతల పురుగులు మృత్యువాత పడతాయి. మిత్ర పురుగులు పొలంలో లేకుంటే పంటకు కీడు చేసే పురుగుల ఉధృతి పెరుగుతుంది. మందు ప్రభవానికి గురైతే మందు ప్రభవానికి గురైన వ్యక్తి నోట్లో వేలు పెట్టి వాంతి చేయించాలి. మూర్చ పోయిన సందర్భంలో మూతికి గాయం కాకుండా రెండు దవడల మధ్య గుడ్డ ఉంచాలి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు తడిగుడ్డతో నెమ్మదిగా తుడవాలి. శరీర ఉష్ణోగ్రత బాగా తగ్గితే దుప్పటి కప్పి వెచ్చగా ఉంచాలి. సకాలంలో హాస్పిటల్ కు తీసుకవెళ్లాలి. అనారోగ్యానికి కారణమైన రసాయనిక మందుల వివరాలు డాక్టర్ కు వివరించాలి. అవగాహన అవసరం పంటలను ఆశించే చీడపీడల నివారణకు ఉపయోగించే పురుగు మందులపై రైతులు అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా ఫెస్టిసైడ్ దుకాణాల్లో పురుగు మందులు నాలుగు రంగుల్లో లభ్యమవుతాయి. వీటిల్లో పుర్రె గుర్తుతో ఉన్నరంగు ఆకుపచ్చ, నీలి, పసుపు రంగులతో కూడిన డబ్బులు ఉంటాయి. పుర్రె గుర్తుతో కూడి ఎర్ర రంగుతో ఉంటే అత్యంత విషపూరితమని గుర్తించాలి. ఆకుపచ్చ రంగు చిహ్నంతో ఉంటే తక్కువ విషపూరిత మని తెలుసుకోవాలి.

# రామానుజ సేవా ట్రస్టు సేవలు చిరస్మరణీయం

**వికలాంగులకు చేయూతను అందించడానికి ట్రై సైకిల్ మరియు కృత్రిమ చేతుల పంపిణీ**

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**జిల్లా విద్యాధికారి రాధా కిషన్**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 21** వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న రామానుజ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ కు చెందిన రామానుజ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో ఆరవ తరగతి చదువుతున్న తేజస్వి పోలియో కారణంగా నడవలేని పరిస్థితి, ఎన్ని ఇబ్బందులు పడుతుందన్న అమ్మాయి పరిస్థితి చూస్తూ చలించిపోయిన ఉపాధ్యాయులు ఈ విషయాన్ని రామానుజ ట్రస్ట్ వాళ్లకు తెలియజేయడం జరిగింది. ట్రస్ట్ యజమానులు డాక్టర్ ధనుంజయ్ మరియు డాక్టర్ కౌశల్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థినికి సహాయం చేయాలనే సంకల్పంతో రెండు ట్రై సైకిళ్ళు అందజేయడం జరిగింది. ఒకటి బ్యాటరీ సహాయంతో నడిచే సైకిల్ మరియు ఇంటిదగ్గర అన్ని ఏర్పాట్లతో ప్రత్యేకంగా చేయించిన రెండు సైకిళ్లను రామానుజ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థినికి అందించడం జరిగింది. ఇందులో భాగంగానే,అదే స్కూల్లో చదువుతున్న విద్యార్థి వినయ్ గతంలో జరిగిన చిన్న యాక్సిడెంట్ వల్ల మోచేతి వరకు చేయి కోల్పోయిన విద్యార్థికి, ఏఐ టెక్నాలజీతో రూపొందించిన కృత్రిమ హ్యాండ్ కూడా అమర్చడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమాన్ని సేవా దృక్పథంతో స్పందించిన రామానుజన్ ట్రస్టు సభ్యులు డాక్టర్ ధనుంజయ్, డాక్టర్ కౌశల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల విద్యాధికారి సీతారాం, మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, వెల్దుర్తి మాజీ సర్పంచ్ వెన్నవరం మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, జగ్గ అశోక్ గౌడ్, మహేందర్ రెడ్డి, మల్లేశం గౌడ్, మరియు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు..

# 24 న జిన్నారం నూతన కోర్టు ప్రారంభం




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జిన్నారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన కోర్టు ప్రారంభం ఈనెల 24వ తేదీ ఆదివారం నాడు ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,న్యాయవాదులు, స్థానిక నాయకుల తో కలిసి పర్యవేక్షించారు. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న న్యాయస్థానం ఏర్పాటు కల నెరవేరుతోందని రవీందర్ గౌడ్ తెలిపారు. కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు న్యాయం పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని, చిన్నచిన్న కేసుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే న్యాయం లభిస్తుందని ఆయన అన్నారు. కోర్టు ఏర్పాటుతో జిన్నారం మండలానికి మరో గుర్తింపు లభించబోతోందని, న్యాయవాదులకు కూడా విస్తృత స్థాయిలో అవకాశాలు కలుగుతాయని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. కోర్టు ఆవరణలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేసి,ఈ నెల 24వ తేదీన జరిగే ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలోనే రైతులకు యూరియా కష్టాలు

**చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాష్ట్రంలో రైతులు యూరియా కోసం కష్టాలు పడుతున్న దుస్థితి కాంగ్రెస్ పాలనలోనే వచ్చిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి పలు సంక్షేమ పథకాలతో అండగా నిలిచిందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులు రాత్రింబవళ్లు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. భారీ వర్షం, ఎండను లెక్కచేయకుండా గంటల తరబడి చెప్పులు పెట్టి లైన్‌లో నిలిచినా కూడా యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి రాష్ట్రానికి సిగ్గుచేటని అన్నారు, రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడాలని అన్నారు, రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక చర్యలు చేపట్టకపోతే, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దేవేందర్ రెడ్డి, సదానంద రెడ్డి, సత్యనారాయణ, స్టార్ సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, జయపాల్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**16 మంది లబ్ధిదారులకు 6 లక్షల 79 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 21** వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ వరకు త్వరలో రెండు లైన్ల రహదారి వైభవం

**నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 21** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంనుండి మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి మోక్షం కలుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గురువారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సుపరిచితంగా రెండు సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో మెదక్ నుండి వెల్దుర్తి వరకు రెండు వరుసల రహదారి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని ఆయన అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్ఠానానికి తాను తెలియజేశానని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పిషరెన్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం తలారి అన్వేష్ సొసైటీ మాజీడైరెక్టర్ పోతిరెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అందరికీ అందుబాటులో యూరియా

**రైతులు ఆందోళన చెందవద్దు**

**తహసిల్దార్ బాల లక్ష్మి, వ్యవసాయ అధికారి ఝాన్సీ**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 21** మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల గోదామును తహసిల్దార్ బాల లక్ష్మి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీతో కలసి తనిఖీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి కేటాయించబడిన యూరియా ప్రతి సంవత్సరం లాగానే,ఈ సంవత్సరం కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. యూరియా అందుబాటులో లేదని తప్పుడు ప్రచారం చేయవద్దని, వచ్చేనెలకు కుడా కావలసిన యూరియా కూడా ఇప్పుడే కొని పెట్టుకుందాం అనే ఆలోచనతో రైతులకు కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు. సెప్టెంబర్ నెలలో కావలసిన యూరియా కేంద్రం నుంచి కచ్చితంగా ఆ నెలలో సరఫరా చేయడం జరుగుతుందని, అనవసరంగా దొరకదేమో అనే భయంతో రైతులు ఇప్పుడే కొని పెట్టుకోవడం వలన యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు. రైతులు వచ్చే సెప్టెంబర్ నెల యూరియా కోసం అదే నెలలో కచ్చితంగా యూరియా సరఫరా ఉంటుందన్నారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని, రైతులు యూరియా కొనుగోలు చేసే సమయంలో ఆధార్ కార్డుతో పాటు తమ పట్టా పాస్ బుక్కుల జిరాక్స్ కాపీని తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# యు ఎస్..పీ.సీ. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 23వ మహ ధర్నా.

**యు.ఎస్. పి. సి. ఆధ్వర్యంలో**



**కల్హే ర్. 21. ఆగస్టు టప్రజా జ్యోతి ఊ** హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన భారీ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూలి గోడపత్రిక ఆవిష్కరణ .యూ.ఎస్.పీ.సి. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్లోని ఇంద్రపార్క్ వద్ద ఆగస్టు 23న జరిగే భారీధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణం యందు బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు కే.అశోక్,కాశీనాథ్ జాదవ్ మరియు టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లాఉపాధ్యక్షులు జి.బాబురావు,గోవింద్,విట్టల్ లు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే బహిర్గతపరిచి ఉపాధ్యాయ సంఘాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి 51 శాతం ఫిట్మెంట్తో జులై 2023 నుండి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే క్లియర్ చేయుట కొరకు ప్రభుత్వం చెప్పినట్టుగా ప్రతినెల 700 కోట్లు రిలీజ్ చేయాలని, సిపిఎస్,ఎన్పీఎస్,యుపిఎస్ లను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి బి.ఎడ్, డీఎడ్ అర్హత గల సెకండరీ గ్రేడ్ టీచర్లకి పి ఎస్ హెచ్ఎం గా పదోన్నతి ఇవ్వాలని, అలాగే కేజీబీవీ యుఆర్ఎస్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం బేసిక్ పే ఇవ్వాలని, గురుకుల పాఠశాలల్లో టైం టేబుల్ మార్చాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో యు.ఎస్.పి.సి నాయకులు సాయిలు, నరేష్, హరిసింగ్, నరసయ్య, ఏసుదాస్, కిష్టయ్య, రాములు, నర్సింలు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల కానుకుంట రహదారి మరమ్మతులు చేయాలని డిమాండ్

**-తహశీల్దార్ కార్యాలయం ముందు**

**సిపిఎం, సిఐటియు ధర్నా**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గుమ్మడిదల మండల కేంద్రం నుండి కానుకుంట గ్రామానికి వెళ్లే రహదారి వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గుమ్మడిదల తాహశీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గుమ్మడిదల కానుకుంట రహదారి పూర్తిగా దెబ్బతిని, గుంతలమయం అయిందని వర్షాకాలంలో మరింత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా, చెదిరిపోయిన రోడ్డు కారణంగా వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరమని అన్నారు. వెంటనే రహదారి మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు ఈ రహదారి సమస్యపై ఎన్నోసార్లు విన్నవించుకున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే నిధులు మంజూరు చేసి రహదారిని పునరుద్ధరించాలనే డిమాండ్ చేశారు. ధర్నాలో సిపిఎం, సిఐటియు నాయకులతో పాటు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం వయోజనులకు అక్షర అభ్యాసం అందించడం.

**మెదక్ సంయుక్త వయోజన విద్యా ఉప డైరెక్టర్ వెంకట్ రెడ్డి**




**కల్హే ర్. 21. ఆగస్టు ట ప్రజా జ్యోతి.,ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్ లో సంయుక్త జిల్లా మెదక్ వయోజన విద్య ఉప డైరెక్టర్ వెంక రెడ్డి మాట్లాడుతూ 'అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం' వయోజనులకు అక్షర జ్ఞానం కల్పించడమే ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఉమ్మడి మెదక్ జిల్లా వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం కల్హేర్ మండల కేంద్రంలో స్థానిక ఉపాధ్యాయులకు, వీ ఏ.ఓ.లు నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని అందరికీ సమానమైన విద్యా హక్కును కల్పించడమే వయోజన విద్య ఒక్క ఉద్దేశమని కావున ప్రతి ఒక్కరూ పూర్తి సహాయ సహకారాలు అందించగలరని తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో కల్హే ర్ మండల విద్యాధికారి శ్రీనివాసులు, ఐ.కే.పీ. ఏ పీ.ఎం. వంశీకృష్ణ, మండల రిసోర్స్ పర్సన్లు రాజ్ కుమార్, యెన్నం నవీన్ రెడ్డి పాల్గొన్నారు

# పేదల వైద్యానికి భరోసా సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్, ఆగష్టు 21(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి నివాసంలో గురువారం కోహీర్ మండలం మనియార్ పల్లీ గ్రామానికి చెందిన బి.బుజ్జమ్మ గారికి 60,000 /- (అరవై వేల రూపాయల) ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారు భర్తకు సీఎం రిలీఫ్ ఫండ్(సీఎం ఆర్ ఎఫ్)చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణు లతో కలిసి అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చిందని వివరించారు.ఈ సహాయనిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కీ,డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి కు కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షద్ పటేల్, శ్రీకాంత్ రెడ్డి, అక్బర్, జుబెర్, అశ్విన్ పాటిల్, అరుణ్, నరేష్ బబ్లూ, బి.మల్లికార్జున్, ఇమామ్ పటేల్,.మహ్మద్.గౌసోద్దీన్, నర్సింహా యాదవ్, మానియార్ పల్లీ కాంగ్రెస్ నాయ కులు అమర్నాథ్,.మోహీన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-180 మంది లబ్ధిదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ..

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్ పూర్ పటాన్ చెరు రామచంద్రాపురం రెవిన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ



లేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్ లు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి మధిర గ్రామంలోని అగ్రహారం లో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, శివ పంచాయతనం, సుబ్రమణ్యం స్వామి, నవగ్రహాలు,, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ పూజారి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు ఉత్సవాలు పూజా నివారణ కార్యక్రమాలు జరుపుతున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా యంత్ర పతిష్టత, ప్రాణ ప్రతిష్టత, హెూమాలు, పూర్ణాహుతి, పూజారి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులు పెద్ద ఎత్తున



స్వీకరించారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా. ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలన పరిసరాల పరిశుభ్రత పై అవగాహన...

**కల్హే ర్ 21. ఆగస్టు టప్రజా జ్యోతి.ఊ.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రాన్ని కలుషిత రాష్ట్రంగా కాలుష్య రహితంగా స్వచ్ఛమైన గాలిని అందించే విధంగా పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి ప్రవేట్ పాఠశాలల్లో సంబంధిత అధికార అనధికార సంస్థలలో తమ తమ పరిసరాలలో చెట్లను పెంచడం కాలుష్య రహితమైన వస్తువులను వాడడం డిస్పోజబుల్ వంటి ఉపయోగకరమే కస్తులను ఉపయోగించడం. ఈరోజు క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్లాస్టిక్ నిర్మూలన పరిసరాల పరిశుభ్రత, సేంద్రీయ ఎరువుల తయారీ విధానం పై పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన వీడియోలను ప్రదర్శిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో




పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు .

# పనుల జాతర విధిగా ప్రారంభించాలి.

ఎంపీడీవో సత్తయ్య.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రతి గ్రామ పంచాయతీలో పనుల జాతర కార్యక్రమాన్ని విధిగా ప్రారంభించాలని ఎంపీడీవో సత్తయ్య అన్నారు. గురువారం కొండాపూర్లో పనుల జాతరపై ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి చేపట్టదలచిన పనుల జాతర ప్రక్రియపై గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా చాటింపు చేయాలన్నారు. లిటిల్ షెడ్, గోట్ షెడ్డు, ప్లాంటేషన్, హార్టీకల్చర్ తదితర పనులు చేపట్టవచ్చున్నారు.

## ఈనెల 23న ఇందిరా పార్క్ మహా ధర్నాను విజయవంతం చేయండి.

-సిపిఎస్ సహా అధ్యక్షుడు కర్రోళ్ల దేవయ్య

**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** ఈనెల 23న హైదరాబాదులోని సెప్టెంబర్ 1న హిందూపురం వద్ద మహాధర్నా తలపెట్టినట్లు సిపిఎస్ సహా అధ్యక్షుడు కర్రల దేవయ్య గురువారం చిన్న శంకరంపేటకు వచ్చిన సందర్భంలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం పాటిస్తున్నట్లు ఇప్పటికే మహా దాన పోస్టులను విడుదల చేసినట్లు తెలిపారు. సిపిఎస్ భూతాన్ని తరిమి కొట్టాలంటే ప్రతి ఉపాధ్యాయుడు మహా ధర్నానకు భారీ సంఖ్యలో హాజరై మన ఐక్యతా భావం చూపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు



## ఆయిల్ ఫామ్ సాగుతూ అధిక లాభార్జన

-ఉద్యాన వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** ఆయిల్ ఫామ్ సాగుతూ రైతులు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని నర్సాపూర్ ఉద్యానవన వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. మండలంలోని కొర్విపల్లికి చెందిన రైతు సాంబశివరావు 12 ఎకరాల ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. వర్షాకాలంలో వర్షం పడగానే, వర్షం తగ్గిన తరువాత కాల్వ ద్వారా బయటకు నీళ్లను పంపించాలని రైతులకు ఉద్యానవనపు వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్యం ప్రవీణ్, ఏఈవో లు రైతులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ సాగుతూ అధిక లాభార్జన

-ఉద్యాన వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** ఆయిల్ ఫామ్ సాగుతూ రైతులు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను అర్జించవచ్చని నర్సాపూర్ ఉద్యానవన వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. మండలంలోని కొర్విపల్లికి చెందిన రైతు సాంబశివరావు 12 ఎకరాల ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. వర్షాకాలంలో వర్షం పడగానే, వర్షం తగ్గిన తరువాత కాల్వ ద్వారా బయటకు నీళ్లను పంపించాలని రైతులకు ఉద్యానవనపు వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్యం ప్రవీణ్, ఏఈవో లు రైతులు పాల్గొన్నారు

# రోడ్ల మరమ్మత్తులతో ప్రజల అండగా నిలిచిన

/బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, పటేల్ గూడ, సుల్తాన్ పూర్ ఐలాపూర్, జానకంపేట, మాదారం ప్రాంతాల్లో వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లను బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముందడుగు వేసి మరమ్మత్తులు చేపట్టారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లన్నీ గుంతల మయం అయ్యాయి,దాదాపు లక్షకు పైగా జనాభా ఈ రహదారులగుండా ప్రతిరోజూ ప్రయాణం సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గం గుంతలతో నిండిపోవడంతో వృద్ధులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో బీరంగూడ కమాన్ నుండి కిష్టారెడ్డిపేట్ వరకు 50 కోట్ల రూపాయలతో 100 అడుగుల డబుల్ రోడ్ నిర్మించబడింది. అయితే వర్షాల కారణంగా ఆ రహదారి పలు చోట్ల దెబ్బతిని, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే ప్రధాన దారుల్లో రోడ్ల మరమ్మత్తులు చేపట్టినట్లు మాణిక్ యాదవ్ తెలిపారు.

# ఘనంగా రాచణ్ణ స్వామి వారి దేవస్థానం

శ్రావణ మాసం ఉత్సవాలు

**జహీరాబాద్,ఆగస్టు 21(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గంలో శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బిడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లాలో శ్రావణ మాసం ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉదయం శ్రీ స్వామి వారికి రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన చేసి తీర్థప్రసాద వితరణ చేశారు ఆలయ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి బిల్వార్చన కుంకుమార్చన చేసి తీర్థప్రసాద వితరణ చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప ఆలయ కమిటీ సభ్యులు దయా నంద్ పటేల్ శ్రీపాల్ ఆలయ అర్చకులు జగదీశ్వర్ స్వామి చెన్న వీరయ్య స్వామి బిచ్చయ్య స్వామి ఆలయ సిబ్బంది బస్వరాజు స్వామి భుజంగం ఏర్పాట్లు చేశారు



భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఆలయానికి మన రాష్ట్రం కాకుండా ఇతర కర్ణాటక మహా రాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించి తమ మొక్కులు తీర్చు కుంటారు. అనంతరం తీర్థ ప్రసాదం భక్తులందరికీ పంచి అన్న ప్రసాదం వితరణ చేశారు.

## సెప్టెంబర్ 8, 13 తేదీలలో నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు.

-సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు..

-రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్ చెరు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** సెప్టెంబర్ 8, 13 తేదీలలో పటాన్ చెరు నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరు పట్టణం వేదికగా నిలువబోతోందని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పటాన్ చెరు కేంద్రంగా నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల, సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉద్యమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించబోతున్నట్లు తెలిపారు. సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని అన్నారు. నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు. సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు.. సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు. ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్ చెరు ఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ లు,. ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 22 నుండి పనుల జాతర.ఉపాధి హామీ పథకం భాగంగా. ప్రారంభం




**కల్హేర్ 21. ఆగస్టుట ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో కల్హేర్ లో ఉపాధి హామీ పథకం లో భాగంగా ఆగస్టు 22 నుండి పనుల జాతర 2025. నూతనంగా ప్రారంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభిస్తున్న పనుల జాతర మొదలవుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ఉపాధి పథకం లో జీవనోపాదుల అభివృద్ధి పనులు లో భాగంగా వ్యక్తిగత ఆస్తుల కల్పన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్ల నిర్మాణం గొర్రెల షెడ్ల నిర్మాణం కొత్త వ్యవసాయ బవుల నిర్మాణం, పండ్లతోటల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ లాంటి పనులకు మంజూరు ఉత్తర్వులను ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఫలవనాలు, వనమహోత్సవం, నీటి సంరక్షణ కోసం జల నిధి లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వ అధికారులు తగ్గిన సూచనలు చేస్తూ యువతకు ఉపాధి కల్పించడానికి మంచి మార్గమని కావున ఇట్టి సదవదేశాన్ని ప్రతి యువతకు ఉపాధి కలిగేటట్లు ముఖ్య ఉద్దేశమని తెలిపారు

## కంకర మిషన్ వారి ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 21** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి ఉప్పు లింగాపూర్ రోడ్డు గుంతలు పడడంతో వెల్దుర్తి కంకర మిషన్ ఆధ్వర్యంలో ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు గురువారం రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ట్రాక్టర్లు, ఎక్స్కావేటర్ సహాయంతో గుంతల్లో సిమెంట్ కంకరతో రోడ్డును చదును చేశారు. దీంతో ఈ రహదారి గుండా ప్రయాణించే గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**తెర్పోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల ప్రజల అందరికీ ఇంది రమ్మ ఇళ్లు అందజేస్తుందని ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు అన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలోని తెర్పోల్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు మాట్లాడుతూ ఇళ్లు లేని వారిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది. అన్నారు. ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షాలకు ఆగమైన అలాదుర్గం జాడలేని మంత్రి

**అల్లాదుర్గ్ మండలంపై చిన్న చూపు ఎందుకు మంత్రిగారు.**

**బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం**





**అల్లాదుర్గం.. ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం పై మంత్రి గారికి చిన్న చూపు ఎందుకని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం ప్రశ్నించారు. భారీ వర్షాలతో ధ్వంసమైన రోడ్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలతో అల్లాదుర్గం మండలంలో తీవ్ర నష్టం జరిగిన మంత్రి స్పందించకపోవడం విడ్డూరమన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బట్టి కుంట చెరువు గండిపడి చుట్టుపక్కల ప్రాంతాల రైతుల పంట పొలాలకు తీరని అన్యాయం జరిగిందని, చెరువు ఖాళీ అయి రైతంగానికి తీవ్ర నష్టం జరిగిందని, ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అల్లాదుర్గం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వరద తాకిడికి ధ్వంసమై రాకపోకలకు వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న అధికారులు తక్షణ మరమ్మత్తులు చేయకపోవడం శోచనీయమన్నారు. మండల పరిధిలోని నీలకంఠపల్లి వెళ్లే రహదారి వరదకు కొట్టుకుపోయిన ఇప్పటివరకు మరమ్మత్తులు చేయడం లేదని , చిల్వర్ గ్రామంలోని నల్లకుంట పెద్ద చెరువు, కట్టు కాలువ ప్రమాద స్థితిలో ఉందని అంతేకాకుండా ఆర్ అండ్ బి ఇరిగేషన్ శాఖ అధికారులు సంఘటన స్థలాలను పరిశీలించడం తప్ప కనీసం ప్రజల ఇబ్బందులు గుర్తించి మరమ్మత్తు పనులు చేపట్టడం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని వరద తాకిడికి ధ్వంసమైన రహదారులను, చెరువులను యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, నారాయణ తదితరులున్నారు.

# శాంతియుత వాతావరణం లో వినాయక చవితి జరుపుకోవాలి.

**ఎస్ఐ శంకర్**



**అల్లాదుర్గం ఆగస్టు 21(ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగలు జరుపుకోవాలని ఎస్ఐ శంకర్ సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫిష్ కమిటీ సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వినాయక ప్రతిష్టకు ముందు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాల వద్ద ప్రభుత్వ నియమాలు పాటించాలని, వినాయక చవితి మొదలుకొని నిమజ్జనం వరకు ఉత్సవ కమిటీ బాధ్యత వహించాలని కోరారు. ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కమిటీ బాధ్యత తీసుకోవాలని, డీజే లకు అనుమతి లేదని ఎవరైనా డీజే పెడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్ సిబ్బంది, నాయకులు బలరాం, సురేష్ గౌడ్, దశరథ్, నాగయ్య, తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన



నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ



**సంగారెడ్డి , ఆగస్టు 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై వోక్సన్ యూనివర్సిటీ , కంకోల్,విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మాట్లాడుతూ ... చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరపరా ముఠాలు ప్రధానంగా విద్యార్థుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరపరా చేస్తున్నారని, విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి గారు మాట్లాడుతూ... విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము “మిషన్ పరివర్తన” కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న “నషా ముక్త్ భారత్ అభియాన్” హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వోక్సన్ యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్, ఉపాధ్యాయ యూనివర్సిటీ డీన్ అన్నం నేని శ్రీలత, శ్రీధర్ డైరెక్టర్ అండ్ సెక్యూరిటీ, కాంకోల్ మెడికల్ ఆఫీసర్ రాణి, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్ పోలీస్ అధికారి , మహిళా జిల్లా సాధికారత సమన్వయకర్త పల్లవి,మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శని అమావాస్యకు మాందాపూర్ శనీశ్వరాలయం ముస్తాబు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** శ్రావణమాసం చివరి రోజు శనివారం అమావాస్య కలిసి రావడంతో శని అమావాస్య పూజలకు మాదాపూర్ లోని శనీశ్వరాలయం ముస్తాబు చేశామని ప్రధాన అర్చకులు పరమేశ్వర స్వామిజీ ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన శనివారం అమావాస్య కలిసి రావడంతో ఈ యొక్క ప్రత్యేకమైన రోజును పురస్కరించుకొని కొండాపూర్ మండల పరిధిలోని మాదాపూర్ గ్రామ శివారులో గల శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఈ పూజలలో భక్తులు పాల్గొని శని దేవునికి నువ్వుల నూనెతో తైలాభిషేకం. శని నివారణ పూజలు చేస్తే భక్తులకు శని నుండి విముక్తి లభిస్తుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రధాన అర్చకులు పరమేశ్వర్ స్వామి తెలిపారు.

## తాత జ్ఞాపకార్థం సొంత గ్రామానికి వైకుంఠ రథం విరాళం.



**అల్లాదుర్గం ఆగస్టు 21(ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. తన తాత జ్ఞాపకార్థం గ్రామస్తులకు ఉపయోగ యుక్తంగా ఉంటుందని భావించి వైకుంఠ రథాన్ని గురువారం మనుమడు శ్రీరామ్ నవీన్ గుప్తా గ్రామపంచాయతీకి అందజేశారు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన కీర్తిశేషులు శ్రీరాం బసవయ్య జ్ఞాపకార్థం మనుమడు శ్రీరామ్ నవీన్ గుప్తా గ్రామానికి ఏదో ఒక సేవ చేయాలని సంకల్పంతో వైకుంఠ రథాన్ని నాయనమ్మ చేతిలో మీదుగా గ్రామస్తులకు అందించారు. సందర్భంగా మాట్లాడుతూ తాను చిరు వ్యాపారిగా సంగారెడ్డిలో జీవనం కొనసాగిస్తున్నానని, తన తాత పేరుమీద వైకుంఠ రథం తన సొంత ఊరికి సేవ చేయాలనే తపనతో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ విట్టల్ గుప్తా, శ్రీరామ్ రజనీకాంత్, వివిధ పార్టీ నాయకులు సురేష్ గౌడ్, బలరాం, బాలకిషన్, ముదిగొండ రవి, డాక్టర్ సత్యం, కోరుబోయిన రవి, శ్రీరామ్ ప్రభు, బత్తుల సురేష్ తదితరులున్నారు.

## శ్రావణమాసం చివరి పూజలు



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 21** మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి వద్ద ముదిరాజులు శ్రావణమాస చివరివారం పూజలు నిర్వహించి పెద్దమ్మ తల్లి అందర్నీ చల్లగా చూడాలని, వర్షాలు సమృద్ధంగా కురవాలని పాడి పంటలతో అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం తో పాటు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జాతీయ వృద్ధుల దినోత్సవం

సంగారెడ్డి , ఆగస్టు 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు ది గ్రేస్ వృద్ధాశ్రమం, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. 2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్ " సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం ", మన సమాజంలోని వృద్ధుల దృక్పథాలు, అనుభవాలు మరియు జ్ఞానాన్ని గుర్తించడం మరియు విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది రిఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉద్యోగులు, వృద్ధులు, ది గ్రేస్ వృద్ధాశ్రమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిర్గాపూర్ మండల స్థాయిలో ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు

సిర్గాపూర్ ఆగస్టు 21(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో డిఈవో ఆదేశాల మేరకు 29-30 వరకు పాఠశాల (స్కూల్ గేమ్స్) ఫెడరేషన్ క్రీడా పోటీలు నిర్వహించబడతయాని ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు. అండర్ 14, 17 విభాగాలల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీ బాల్ క్రీడా పోటీలను బాల,బాలికలకు నిర్వహించ బడుతాయాని అన్నారు. అండర్ 14 లో పాల్గొనే వారు 01/01/2012 నాడు (లేదా) ఆ తర్వాత పుట్టిన వారు, అండర్ 17 వారు 01/01/2009 నాడు (లేదా) తర్వాత పుట్టిన వారు మాత్రమే అర్హులని, అందుకు తగిన ఆధారమైన బోనాఫైడ్ ను సమర్పించాలని అన్నారు. గురువారం నాడు ఎంఈవో నాగారం శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఎంఈవో కార్యాలంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ పీడీ, రమేష్ పీడీ, రాజేందర్ పిఈటి, రాజు పిఈటి, సుమలత పిఈటి, కవిత పిఈటి, లక్ష్మణ్ ఐపీ ప్రధానోపాధ్యాయులు, శివకుమార్ సీఆర్పి పాల్గొన్నారు.



# గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించండి.

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. మధుసూదన్ రెడ్డి

కల్హే ర్. 21. ఆగస్టు ట ప్రజా జ్యోతి.. ఈ సంగారెడ్డి జిల్లాలోని నియోజక వర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లోని అన్ని గ్రామాలలో మండపం ఏర్పాటు కోసం అనుమతి తప్పనిసరి, ఆన్లైన్లో అన్ని వివరాలు ఇవ్వండి కరెంట్ కనెక్షన్ కోసం డీ.డి తప్పనిసరి, విద్యుత్ అధికారుల పర్మిషన్ తీసుకోండి విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి. నిపుణులతో పనులు చేయించండి. మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు, ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు. డీజే లకు అస్సలు అనుమతి లేదు. రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు పోలీసుజి మైక్లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉంచాలి మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి. భక్తుల తాకిడికి తగినట్లు మండపాల దగ్గర ఏర్పాట్లు తప్పనిసరి. వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి, ట్రాఫిక్ కు ఆటంకం కలిగించరాదు. భక్తుల గైడ్ కోసం వాలంటీర్స్ ఏర్పాటు చేసుకోవాలి, ముఖ్యంగా ట్రాఫిక్ క్యూలైన్స్ మేనేజ్మెంట్ కోసం. మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా), మరియు కమిటీ ప్రెసిడెంట్/కన్వీనర్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి. విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం/ జిహెచ్ఎంసి / పోలీస్ శాఖ. రెవెన్యూ పంచాయతీ శాఖ.సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలు మాత్రమే వినియోగించాలి. పోలీస్ ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో కనపడేలా ప్రదర్శించాలి.



## మెదక్ ఖజానా శాఖ సహాయ సంచాలకులుగా (ఏ డి)అనిల్ కుమార్ మరాఠి

(ఎవ్ ఎ సి) గా

బాధ్యతలు స్వీకరణ



మెదక్ (ప్రజాజ్యోతి )మెదక్ జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులుగా(ఎవ్ఎ సి) అనిల్ కుమార్ మరాఠి గురువారం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు అనిల్ కుమార్ మరాఠి మాట్లాడుతూ ట్రెజరీ కార్యకలాపాలను పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ మరాఠీ కి ఖజానా శాఖ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కోశాధికారి ఎస్ వేణుగోపాల్, జూనియర్ అకౌంటెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 21: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఆపద సమయంలో ఆపన్నా హస్త అందిస్తూ పేదవారికి అండగా నిలుస్తుంది అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు, శివ్వంపేట మండల కేంద్రంలో 24 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ 8,60,000 చెక్కుల పంపిణీ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి ప్రభుత్వం అని పేదవాని కనీస అవసరాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని అందులో భాగంగానే ఇందిరమ్మఇండ్లు,సన్న బియ్యం,రైతు భరోసా,ఉచిత కరెంటు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా మొదలగు సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,శివ్వంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డి,కర్ణాకర్ రెడ్డి,సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం,మాజీ జెడ్పిటిసి కమలాపుల్ సింగ్,రాష్ట్ర నాయకులు తరుణ్,నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి,గడ్డమీద కృష్ణ,నారా గౌడ్,మండల యూత్ అధ్యక్షులు అక్బర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి.






లాంగ్ పెండింగ్ కేసులు, ఎబ్.బి.డబ్ల్యూ ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి..

ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్లో మెళకువలు నేర్చుకోవాలి.

ప్రజలకు అందుబాటులో ఉంటూ, వివిధ రకాల నేరాల గురించి అవగాహన కల్పించాలి..

మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన..

జిల్లా ఎస్పీ. శ్రీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి , ఆగస్టు 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా గురువారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్-ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ మరియు ఎబ్.బి.డబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని అధికారులకు సూచనలు చేశారు. పోక్సో, అత్యాచార కేసులలో వీలైనంత తొందరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, అందుకు భరోసా సెంటర్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్లో ఏవైనా సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, నివృత్తి చేసుకోవాలని, ఎన్.బి.డబ్ల్యూ పెండింగ్ కేసులలో సబ్-డివిజన్ పరిదిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పెండెన్సీ తగ్గించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు ప్రతిరోజు సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది యోగక్షేమాలు తెలుసుకోవాలని, సిబ్బందికి సమస్యలున్నట్లైతే వెంటనే స్పందించాలన్నారు. మహిళా సిబ్బంది పట్ల మర్యాదగా నడుచుకోవాలని, పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని, వారి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఎస్.హెచ్.ఓ లు తమ పరిధిలో గల అన్ని గ్రామాలను నెలలో ఒకసారైనా సందర్శించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "ఫింగర్ప్రింట్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. నూతన చట్టాలపై సిబ్బంది, అధికారులు అవగాహన కలిగి ఉండాలని, చిన్నపిల్లల్ని విచారించేటప్పుడు చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్లో, సాధారణ దుస్తువులు దరించి, ఫ్రెండ్లీ వాతావరణంలో విచారించాలని అన్నారు. సబ్-డివిజన్ పరిధిలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం" నిర్వహిస్తూ కొత్త వ్యక్తులను గుర్తించాలని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది కలిసి నేరం చేసినట్లయితే, వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని అన్నారు. గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబీ పండగలు ఏక కాలంలో వస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా మండల కేంద్రాలలో పీస్ కమిటీ మరియు డిపార్ట్మెంటల్ కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. సబ్-డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన త్వరితగతిన స్పందించడానికి "క్యూ.ఆర్.టి" (క్విక్ రియాక్షన్ టీం) లను ఏర్పాటు చేయాలని డీఎస్పీలకు సూచించారు. గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని లౌడ్ స్పీకర్స్, మైక్స్ పరిమిత లిమిట్లో, నిర్దిష్ట సమయం వరకే వినియోగించేలా మండప యజమానులకు గైడ్ చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. గంజాయి స్మగ్లర్లపై జిల్లా కేంద్రం నుంచి నిఘా ఉంటుందని, అదేవిధంగా తమ తమ ఏరియాలో గల డ్రగ్ సెల్లర్స్, డిమాండ్స్ దారులను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఎస్. హెచ్. ఓ. లకు సూచించారు. ప్రజలు "హ్యాక్-ఐ" అప్లికేషన్ గురించి తెలుసుకొని అప్లికేషన్ ద్వారా మనకు అవసరమైన సేవలను పొందవచ్చు అని జిల్లా ప్రజలకు సూచించడం జరిగింది. ఆన్లైన్ మోసాలు, మల్టీలెవెల్ మార్కెటింగ్ పై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని మల్టీలెవెల్ మార్కెటింగ్ నిర్వాహకులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ, పోలీస్ అధికారులం అంటే నమ్మరాదని ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అన్నీ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్యూనిటీ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా., ఇంటి రక్షణకై ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో ప్రజలకు ఉపయోగపడే, వీధి రోడ్డుకు ఉన్న కెమెరాలను నేను సైతం కెమెరాలుగా జియో ట్యాగ్ చేయించే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం వివిధ కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా వాదనలు వినిపించిన, పి.పి శైలజ, విజయ్ శంకర్ రెడ్డి, సత్యనారాయణ, రాజేశ్వర్ మరియు సూర్ రెడ్డి లను ఎస్పీగారు అభినందించి, సత్కరించడం జరిగింది. అదే విధంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి, రివార్డ్ లు అందజేశారు. అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ. ప్రతి వెహికిల్ ను రెగ్యులర్ సర్వీస్ చేయించాలని, ఎలాంటి రిపేర్స్ ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ. వెహికిల్ పూర్తి స్థాయిలో కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామారావ్ ఉన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి,సైబర్ క్రైమ్ డియస్పి వేణుగోపాల్ రెడ్డి, డీసీఆర్బీ డియస్పి సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఎస్.నాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## జేమ్లా తండా కాలువ గండిని పూడ్చండి

**బీజేపి మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి**



**సిర్గాపూర్ ఆగస్టు 21(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు జలాశయం నుండి వచ్చే కుడి కాలువకు జేమ్లా తండా శివారులో పడిన గండిని పూడ్చుడంలో నీటి పారుదల శాఖ అధికారులు విఫలమయ్యారని బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి అన్నారు. గురువారం గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. జలాశయం నిండిన చివరి ఆయకట్టు వరకు నీరు అందక రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వరి నాట్లు వేసేందుకు పొలాలు సిద్ధం చేసుకుంటున్న రైతులకు నీరు రాక అవస్థలు పడుతున్నారని విమర్శించారు. వరి మడులు ఎండిపోతున్నాయని అన్నారు. కాలువల ఆధునీకరణ చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు విఫలం అయినట్లు తెలుస్తోందన్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి కాలువ గండి పూడ్చి వెంటనే నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గుండు అనిల్, మండల ఉపాధ్యక్షుడు కంట్రపల్లి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

: ఎస్సై మహేష్




**సిర్గాపూర్ ఆగస్టు 21(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలోని ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎస్సై మహేష్ అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గణేష్ మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనలు, గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన సమయనికి నిమర్జనం పూర్తి చేయ్యాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయ్యాలి. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే స్థానిక పోలీస్ వారికీ గాని (లేదా) డయల్ 100 గాని సమాచారం అందించాలని ఎస్సై మహేష్ గురువారం ఓ ప్రకటనలో

తెలిపారు.

# సోషల్ మీడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ఉన్నత చదువులు చదివి సమాజంలో గుర్తింపు పొందాలి

రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య



**రాయపోల్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి** అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాని ఉపయోగించవద్దని విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య, గజ్వేల్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. తరగతి గదులలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని, లేదంటే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సుగంధ లత, గజ్వేల్ షీటీమ్ కానిస్టేబుళ్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు, వాస్తవాలను వెలికితీయడమే జర్నలిస్టు పాత్ర

దౌల్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నగేష్




**రాయపోల్ /దౌల్తాబాద్ ప్రజా జ్యోతి** ప్రజాసమస్యలను, సంఘటనలు వాస్తవాలను వెలికి తీయడమే లక్ష్యంగా జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గొల్లపల్లి నగేష్, గౌరవ అధ్యక్షులుగా సంతోష్, ఉపాధ్యక్షులుగా కావేటి బాబు లను ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని మేలుకొలపడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని దానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. జర్నలిస్టుల ముసుగులో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నిబద్ధతతో నిర్భయంగా పనిచేస్తానని ప్రజలకు తెలిపారు. మండలంలోని ఎలాంటి సమస్యలు ఉన్న ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించవచ్చని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా రణం అజయ్ గౌడ్, కోశాధికారిగా బొల్లం రాజేష్, సలహాదారులుగా డప్పు కార్యవర్గ సభ్యులుగా శ్రీరాములు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ వార్డు సభ్యుడు మహేష్ మృతి

- కన్నీటి వీడ్కోలు పలికిన స్నేహితులు
- తిమ్మాపూర్ లో విషాదం



**జగదేవపూర్: ఆగస్టు 21(ప్రజాజ్యోతి)** గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మాజీ వార్డు సభ్యుడు మృతి చెందిన సంఘటన గురువారం జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. జగదేవపూర్ మండలంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహేష్ (38) అనే వ్యక్తి గ్రామంలో తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేసి గెలుపొందారు. ఐదేళ్ల పాటు వార్డు సభ్యులుగా గ్రామంలో సేవలు చేస్తూ పేరు ప్రతిష్టలు సంపాదించారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండేవారు. గత వారం రోజుల క్రితం జ్వరం రావడంతో గ్రామంలో ఓ ఆర్ఎంపి వైద్యుడి వద్ద చికిత్స పొందారు. అయినా జ్వరం తక్కువ కాకపోవడంతో గజ్వేల్ లో ఓ ప్రయివేటు హాస్పిటల్ కు తీసుకెళ్లారు. అయినా జ్వరం తక్కువ కాకపోవడంతో హైదరాబాదులో ఓ ప్రయివేట్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. స్నేహితులు కన్నీటి వీడ్కోలు అందరితో కలుపుగోలుపుగా ఉండే మాజీ వార్డు సభ్యుడు మహేష్ ఆకాల మరణంతో తిమ్మాపూర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి. తోటి స్నేహితులు కలిసి కొడకండ్ల నుండి మహేష్ శవం ముందు పెద్ద ఎత్తున్న బైక్ లతో కన్నీటి ర్యాలీ నిర్వహించారు. మిత్రమా జోహర్లు అంటూ పెద్ద ఎత్తున్న నినాదాలు చేస్తూ విషాదం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మహేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు సంతాపం తెలిపారు.

## నకిలీ యాప్‌లతో సైబర్ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు.

నకిలీ యాప్ లను నమ్మి ప్రజలు మోసపోకూడదు

అధికారిక వెబ్‌సైట్లు లేదా గుర్తింపు ఉన్న అప్లికేషన్ల ద్వారానే లావాదేవీలు జరపాలి

తూప్రాన్ సిఐ రంగాకృష్ణ




**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 21** ఒక వ్యక్తి వాట్సాప్ గ్రూప్ ద్వారా వచ్చిన లింక్ ఆధారంగా ఒక నకిలీ షేర్ మార్కెట్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, అందులో పెట్టుబడుల రూపంలో దాదాపు రూ. 25 లక్షల వరకు జమ చేసి మోసపోయిన దురదృష్టకరమైన సంఘటన తూప్రాన్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ విషయం వెలుగులోకి రావడంతో, తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విచారణలో ఇది ఒక సైబర్ మోసపూరిత చర్యగా గుర్తించబడిందని, అపరిచిత లింకులు లేదా తెలియని యాప్స్ ద్వారా ఈ తరహా మోసగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్, మెసెంజర్ లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో వచ్చే తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని, అధికారిక వెబ్‌సైట్లు లేదా గుర్తింపు ఉన్న అప్లికేషన్ల ద్వారానే లావాదేవీలు జరపాలని విజ్ఞప్తి చేశారు. షేర్ మార్కెట్ లేదా ఆన్‌లైన్ ఇన్వెస్ట్మెంట్స్ పేరుతో అధిక లాభాలు వస్తాయని చెప్పే యాప్‌లు, వెబ్‌సైట్లు అన్నీ నమ్మకూడదని, ఇటువంటి మోసపూరిత చర్యలు గమనించిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## ఎంపీ సొంత నిధులతో ఐమెక్స్ సోలార్ లైట్స్ మంజూరు



**నంగునూరు( ప్రజా జ్యోతి)** నంగునూరులో రామచంద్రాపురం, సిద్దన్నపేటరాజగోపాల్ పేట ముండ్రాయిగ్రామాలకు ఐమాక్స్ లైట్లు ఇప్పించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ తన పార్లమెంట్ నియోజక వర్గంలో సొంత నిధులతో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం చేపడతాడు అని కొనియాడారు. అదే విధంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకుముందు ఉన్న ఎంపీ ల లాగ కాకుండా రఘునందన్ రావు ఒక మాట చెబుతుండేవారు మోచేతిలో బలముంటే మొండి కొడవలి కూడా తెగుతది అన్న చందంగా నిజంగా నాయకుడిలో ధైర్యం ఉంటే ఎక్కడి నుండైనా నిధులు రాబట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తాడు. అనేదాంట్లో భాగమే ఈ సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు రానున్న రోజుల్లో గ్రామాలలో అభివృద్ధికి పనులకు సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి,నరేష్,సతీష్ గౌడ్, లవకుమార్ రాజినికర్ రెడ్డిభూపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# రైతన్న జర భద్రం

- రసాయనిక మందుల పిచికారీలో జాగ్రత్త
- నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాపాయం
- అప్రమత్తత అవసరం
- ఏఓ వసంతరావు



**జగదేవపూర్: ఆగష్టు 21(ప్రజాజ్యోతి)** పురుగు మందులు అంటేనే అత్యంత ప్రమాదకరమైనవి. అవి మన శరీరంలోకి వెళ్లినా వాటి వాసన పీల్చిన ఆరోగ్యానికి హానికరమే. పంటలపై పురుగు మందులు పిచికారీ చేయడంలో అవగాహన లేకపోవడం, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పిచికారీ చేసి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. అలాగే అనారోగ్యానికి గురైన రైతులు ఉన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు ప్రతి సీజన్ లో చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం పత్తి, వరి, కంది, ఇతర పంటలలో కలుపు, పురుగు నివారణకు రసాయనిక మందులను పిచికారీ చేస్తున్నారు. పంటకు హాని జరుగుతుందన్న ఏమరుపాటులో రైతులు, వ్యవసాయ కూలీలు వ్యక్తిగత జాగ్రత్తలు మరిచిపోతున్నారు. ప్రాణాంతకమైన రసాయనిక మందుల వినియోగం విషయంలో ఏమరుపాటు వద్దని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. పురుగు మందుల పిచికారీ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే మేలని సూచించారు. అవసరమైన పరికరాలు వాడాలి.. పంటలకు పురుగు మందులు వాడడానికి వ్యవసాయ శాఖ సూచించిన స్ప్రేయర్లనే వాడాలి. ముఖ్యంగా పంటలో మొక్కల స్థాయిని బట్టి స్ప్రేయర్లు ఉపయోగించాలి. పత్తిలో హ్యాండ్ స్ప్రేయర్ పవర్ స్ప్రేయర్ల కంటే తైవాన్ స్ప్రేయర్ ద్వారా మొక్కలకు నేరుగా మందు పిచికారీ చేసే వీలుంటుంది. పరిమితికి మించి వద్దు పంటకు ఆశించిన తెగుళ్లు పురుగుల నివారణకు ఇష్టమొచ్చిన మందులు చల్లితే ఉపయోగం ఉండదు. విష తీవ్రతలో తేడా ఉంటుంది. పిచికారీ చేసేటప్పుడు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న అస్వస్థతకు గురవుతారు. వ్యవసాయ శాఖ, శాస్త్ర వేత్తలు ఫెస్టిసైడ్స్ దుకాణాదారులు సూచనలు పాటించాలి. పరిమితికి మించి పంటలకు మందులు పిచికారీ చేస్తే మేలు కన్నా కీడు ఎక్కువగా జరుగుతుంది. జాగ్రత్తలు వహించకుంటే పంటకు మేలు చేసే సాలీడు, అక్షింతల పురుగులు మృత్యువాత పడతాయి. మిత్ర పురుగులు పొలంలో లేకుంటే పంటకు కీడు చేసే పురుగుల ఉధృతి పెరుగుతుంది. మందు ప్రభవానికి గురైతే మందు ప్రభవానికి గురైన వ్యక్తి నోట్లో వేలు పెట్టి వాంతి చేయించాలి. మూర్ఛ పోయిన సందర్భంలో మూతికి గాయం కాకుండా రెండు దవడల మధ్య గుడ్డ ఉంచాలి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు తడిగుడ్డతో నెమ్మదిగా తుడవాలి. శరీర ఉష్ణోగ్రత బాగా తగ్గితే దుప్పటి కప్పి వెచ్చగా ఉంచాలి. సకాలంలో హాస్పిటల్ కు తీసుకవెళ్లాలి. అనారోగ్యానికి కారణమైన రసాయనిక మందుల వివరాలు డాక్టర్ కు వివరించాలి. అవగాహన అవసరం పంటలను ఆశించే చీడపీడల నివారణకు ఉపయోగించే పురుగు మందులపై రైతులు అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా ఫెస్టిసైడ్ దుకాణాల్లో పురుగు మందులు నాలుగు రంగుల్లో లభ్యమవుతాయి. వీటిల్లో పుర్రె గుర్తుతో ఉన్నరంగు ఆకుపచ్చ, నీలి, పసుపు రంగులతో కూడిన డబ్బులు ఉంటాయి. పుర్రె గుర్తుతో కూడి ఎర్ర రంగుతో ఉంటే అత్యంత విషపూరితమని గుర్తించాలి. ఆకుపచ్చ రంగు చిహ్నంతో ఉంటే తక్కువ విషపూరిత మని తెలుసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు - పురుగు మందు డబ్బా మూత నోటితో తీయవద్దు. మందు ద్రావణాన్ని చేతితో కలుపవద్దు. - మందు ఒకేసారి సరిపడా కలుపుకోవాలి. - పవర్ స్ప్రేయర్ నాజిల్ ను పెద్దగా చేయరాదు. పిచికారీ సన్నగా, తుంపరలా ఉండేలా చూసుకోవాలి. - మందు తగిన మోతాదులో పిచికారీ చేయాలి. మోతాదు మించితే పంటలకు ప్రమాదం. - ఒకేసారి రెండు లేదా మూడు రకాల మందులను పిచికారీ చేయరాదు. - చేతికి గ్లౌసులు, కళ్ల అద్దాలు, ముఖానికి మాస్క్, తలకు టోపీ లేదా రుమాలు తప్పనిసరిగా ధరించాలి. చేతి వేళ్లకు గోర్లు పెంచుకోకూడదు. పత్తిలో అయితే కాళ్లకు బూట్లు ధరించాలి. - ఉదయం, సాయంత్రం ఎదురుగా గాలి వచ్చేటప్పుడు పురుగు మందులు పిచికారీ చేయ కూడదు. గాలి వీస్తున్న వైపే పిచికారీ చేస్తు వెళ్లాలి. - పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో పొగతాగరాదు. పోగాకు ఉత్పత్తులు, గుట్కాలు తినవద్దు. చేతులు నోట్లో పెట్టుకోవడం, కళ్లు నలుచుకోవడం అసలు చేయకూడదు. - పంట ఏపుగా పెరిగి ఉంటే చేతిపంపుతో కాకుండా స్ప్రేయర్ తోనే పిచికారీ చేయాలి. - కొన్ని రకాల పురుగుమందులు పవర్ స్ప్రేయర్ తో పిచికారీ చేయరాదు. స్ప్రేయర్ తో పిచికారీ చేస్తే మందు గాలిలో కలిసి ఇతర పంటలపై పడితే పంట నాశనం అవుతుంది. - గాయాలైన చేతులత మందు పిచికారీ చేయ రాదు. పిచికారీ చేసిన వెంటనే కాళ్లు, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తలస్నానం చేయాలి. - పిచికారీ చేసేటప్పుడు ప్రత్యేకమైన దుస్తులు మాత్రమే ధరించాలి. వాటిని విడిచిన తర్వాత మిగతా దుస్తులతో కలిపి శుభ్రం చేయొద్దు. - చిన్నపిల్లలకు పురుగుమందులను సాధ్యమైనంత వరకు దూరంగా ఉండేలా జాగ్రత్త పడాలి. పిచికారీ అనంతరం పురుగు డబ్బాలను గోతి తీసి పాతి పెట్టాలి.

## ఎస్సీ హాస్టల్ తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్

**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 21** మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ భోజనం తీరు అడిగి తెలుసుకొని చుట్టూ పరిసరాల ప్రాంతాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు విద్యార్థులకు మీకు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తేవాలని అన్నారు వీరి వెంట ఎంపిడిఓ, కార్యదర్శి, హాస్టల్ వార్డెన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు



## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- ఎంపిడిఓ రాంరెడ్డి



**జగదేవపూర్: ఆగష్టు 21(ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అలాగే కూలిన పాత ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా పాత ఇండ్లలో కూలిపోయే దశల్లో ఉన్న ఇళ్లల్లో ఉండవద్దని సూచించారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ నిర్మూలన కు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దోమల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తున్నట్లు చెప్పారు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా చెత్త బండిలో వేయాలన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి నరేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది లచ్చయ్య, తిరుపతి, రాములు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు, వాస్తవాలను వెలికితీయడమే జర్నలిస్టు పాత్ర




**దౌల్తాబాద్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి:** సమస్యలను, సంఘటనలు వాస్తవాలను వెలికి తీయడమే లక్ష్యంగా జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గొల్లపల్లి నగేష్, గౌరవ అధ్యక్షులుగా సంతోష్, ఉపాధ్యక్షులుగా కావేటి బాబు లను ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని మేలుకొలపడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని దానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. జర్నలిస్టుల ముసుగులో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నిబద్ధతతో నిర్భయంగా పనిచేస్తానని ప్రజలకు తెలిపారు. మండలంలోని ఎలాంటి సమస్యలు ఉన్న ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించవచ్చని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా రణం అజయ్ గౌడ్, కోశాధికారిగా బొల్లం రాజేష్, సలహాదారులుగా దప్పు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా శ్రీరాములు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# అక్షరాస్యులను చేయడం అందరి బాధ్యత

.మండల విద్యాధికారి మాధవరెడ్డి.

**జగదేవపూర్: ఆగస్టు 21(ప్రజాజ్యోతి)** సమాజంలోని నిరక్షరాస్యుని అందరిని అక్షరాస్యులు చేసే బాధ్యత అందరూ తీసుకోవాలని మండల విద్యాధికారి ఎం. మాధవరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో నవభారత్ సాక్షరత కార్యక్రమం ఉల్లాస్ పై మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గ్రామైక్య సంఘాల నాయకులకు ,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గుర్తించిన నిరక్షరాస్యులను వలంటీర్లకు జతపరిచి అభ్యసనా కార్యక్రమాలను ప్రారంభించేందుకు సన్నద్ధులు కావాలని సూచించారు. గ్రామాల్లో 8వ తరగతి ఆపైన చదువుతున్న విద్యార్థులు, పట్టభద్రులు, విశ్రాంత ఉద్యోగులు, ఇతర విద్యావంతులు, సామాజిక చైతన్య కేంద్రాలలో సేవా భావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ స్వచ్ఛంద బోధకులు, అభ్యాసకులకు అనుకూల సమయంలో బోధన నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ ప్రభుత్వేతర పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ భవనాలు, ఉన్నత విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, స్థానిక సాంస్కృతిక కేంద్రాలు, గ్రంథాలయాల వంటి వాటిని సామాజిక చైతన్య కేంద్రాలుగా ఉపయోగించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంటరీ టీచర్ గా పాల్గొనే



విద్యార్థులకు విద్యా క్రెడిట్లను ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. అక్షర వికాసం, ఇతర బోధనా సామగ్రి, ఉల్లాస్ ఆప్ లేదా ఎన్సీఈఆర్టీ యొక్క దీక్ష పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని, డిటిహెచ్ టీవీ ఛానల్ నెంబర్ 14 లో కూడా ప్రాంతీయ భాషల్లో వయోజన అభ్యాసకుల కోసం పాఠాలు ప్రసారమవుతాయని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత అభ్యసన అనంతరం సర్టిఫికెట్ జారీ చేస్తారని కాబట్టి ఈ కార్యక్రమాన్ని గురించి ప్రస్తుతం శిక్షణ పొందిన ఉపాధ్యాయులు గ్రామైక్య సంఘ నాయకులు ఆయా గ్రామాల్లో స్వచ్ఛంద బోధకులకు ఇవ్వాల్సి ఉంటుందని ఎంఈఓ మాధవరెడ్డి తెలిపారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సైదులు కే కనకయ్య ఏపీఎం నరసయ్య ఆర్పి రిసోర్స్ పర్సన్స్ శివప్రసాద్ మాణిక్య రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల పొదుపు సంఘ నూతన భవనం ప్రారంభం

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 21 :** బెజ్జంకి మండల కేంద్రంలో మహిళ పొదుపు సంఘ నూతన భవనంను గురువారం రోజున వరంగల్ సీడీఎఫ్ అధికారిణి ఎర్రవెల్లి రేవతి, డిఓ సుమలత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన భవనంను మహిళలందరూ కలిసి 12 లక్షల రూపాయల పొదుపు నిధుల ద్వారా నిర్మించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సమితి మహిళా అధ్యక్షురాలు ఉమ, విజయ సంఘ అధ్యక్షురాలు జడల కవిత, ఘనకురాలు సంగ లత, సిద్దిపేట సమితి అధ్యక్షులు లక్కిడి చంద్రా రెడ్డి, సమితి ఉపాధ్యక్షులు బెజ్జంకి





పురుషుల పొదుపు సంఘ అధ్యక్షులు బొనగం రమేష్, ఉపాధ్యక్షుడు బుర్ర కిషన్, సంగ రవి, మహిళ అధ్యక్షురాలు బొనగం వినోద, ఉపాధ్యక్షురాలు సంఘ రవళి, ఘనకురాలు నార్ల అనురాధ, నాయకులు బొల్లం శ్రీధర్ (పెద్దన్న), రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 21 :** రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్థులకు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి నాయకులు రావుల రాజు ముదిరాజ్, కొరివి తిరుపతి ముదిరాజ్ లు ఆరోపించారు. మండలంలోని బేగంపేట గ్రామంలో గల చెరువు వద్ద వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి చెరువుకు గత ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 సంవత్సరం నుండి ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించి, మత్స్యకారులను ఆదుకోవాలని ఆర్థిక భరోసాను కల్పించి, ముదిరాజ్ లు ఉపాధి పొందుటకు కృషి చేశారన్నారు. మత్స్యకారులకు రాష్ట్రంలో ఉన్న ప్రతి చెరువుకు పూర్తి స్థాయిలో చేప పిల్లలు పంపిణీ చేశారని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆగస్టు నెల పూర్తి అవుతున్న ఇంతవరకు చేప పిల్లల పంపిణీ చేయలేదని, ఈ చేప పిల్లల పంపిణీ పథకంకు మంగళం పాడాలని చూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఉచిత చేప పిల్లల పంపిణీ



చేయాలని కోరారు. లేనియెడల రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులమందరం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రావుల కనకయ్య ముదిరాజ్, బేగంపేట ముదిరాజ్ సంఘం నాయకులు కొరివి కొమురయ్య ముదిరాజ్, రాజేందర్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, దేవనబోయిన సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయండి

మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 21 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు, ఇండ్ల నిర్మాణంను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ కోరారు. మండలంలోని దాచారం గ్రామంలో గురువారం రోజున బామండ్ల బాలవ్వకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు ప్రధానద్వారం (కడప) ప్రతిష్టపన పూజ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని, ఇండ్లు లేని పేదలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణం త్వరగా పూర్తి చేసుకున్న వారికి డబ్బులు విడతలవారిగా వెంటనే జమ అవుతున్నాయని అన్నారు. మండలంలో అందరికన్నా ముందు ఇంటి నిర్మాణం పూర్తిచేసి, గృహప్రవేశం చేసే లబ్ధిదారుకు తన వంతుగా ప్రోత్సాహక బహుమతిని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, నాయకులు బైర సంతోష్, బోడిగే రామచంద్రం, పెంటమీది వెంకన్న, న్యాలం రాజేశం, దీటి మల్లేశం, మాతంగి భాస్కర్, గాదగోని అశోక్, కనగండ్ల రమేష్, గూడెం తిరుపతి గూడెం మొండయ్య కనగండ్ల పోచయ్య, సవనపెల్లి రాజు, లింగాచారి, రాజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

మెదక్

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు.

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.

# గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి




ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలపై లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

భూ పిర్యాదుల పరిష్కరణ దిశగా చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పర్యవేక్షించాలి

వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి

మున్సిపాలిటీ లో శానిటేషన్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

జాతీయ రహదారి డివైడర్ పై మొక్కలు నాటాలి

అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు

మున్సిపాలిటీ అభివృద్ధిపై వేరువేరు సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజవర్గ అభివృద్ధిపై హుస్నాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పెండింగ్ పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాల పై హుస్నాబాద్ మున్సిపాల్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వరుస సమీక్షా సమావేశాలు నిర్వహించారు. హుస్నాబాద్ ప్రాంతానికి సాధ్యమైనంత త్వరగా నీళ్లు అందించడానికి గౌరవెల్లి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి కావడానికి వేగంగా భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందనీ మొదటి దశలో అర్హులైన లబ్ధదారుల ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక కిరాయి విషయంలో లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని, అవసరమైన మట్టి అనుమతుల విషయంలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. మరోవైపు అర్హత ఉన్న లబ్ధిదారుల ఎంక్వైరీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రభుత్వం కొత్తగా అందిస్తున్న రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ గా కొనసాగుతాయని తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు రాకపోతే వారికి అందేలా చూడాలని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, రైతులకు రుణమాఫీ , రైతుభరోస కార్యక్రమాలు చేపట్టామని ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని తెలిపారు. వన మహోత్సవం ద్వారా ప్లాంటేషన్ ప్రక్రియ వేగంగా జరగాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ లోని మూడు మండలాల్లో మూడు కొత్త నర్సరీలు ఏర్పాటయేలా స్థల సేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని జిల్లలగడ్డలో అర్బన్ డెవలప్మెంట్ పార్క్ కి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం జరిగేలా సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. మహా సముద్రం గండి ద్వారా ఏకో టూరిజం ట్రెక్కింగ్, పాపన్న పోర్ట్ పై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ స్థలాల్లో విద్య సంస్థలకు, ఇతర భవనాలకు అవసరమైన స్థలాలు సేకరించి ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు విధిగా గురుకుల పాఠశాలలు పర్యవేక్షించాలని సూచించారు, పంచాయితీ రాజ్ లో పెండింగ్ లో ఉన్న రోడ్లు ఇంజినీరింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడైనా అవసరమైన రోడ్ల ప్రతిపాదన పూర్తి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ లో స్పోర్ట్స్ ముందుండాలని అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. హుస్నాబాద్ లో స్విమ్మింగ్ పూల్ , ఫుట్బాల్ కోర్టు ల మంజూరు ప్రతిపాదనలపై ఆరా తీశారు. హుస్నాబాద్ లో మున్సిపాలిటీ అభివృద్ధి పై వర్షాలు, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్, వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ లో పెండింగ్ లో సెంట్రల్ లైటింగ్ పనులు జాతీయ రహదారి పనులపై, డివైడర్ మధ్యలో మొక్కల పెంపకం, రోడ్డుకు ఇరువైపుల మొక్కల పెంపకం అవెన్యూ ప్లాంటేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు. హుస్నాబాద్ లో ఉన్న ప్రతి వార్డులో శానిటేషన్ బాగుండాలని ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వార్డు ఆఫీసర్లు నేరుగా వెళ్లి సమస్యలు తేలుకోవాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఆరోగ్య ఇబ్బందులు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. మహిళ సంఘాలలో 15 సంవత్సరాలకి అవకాశం కల్పించి 65 సంవత్సరాల వరకు అవకాశం ఉండడంతో ప్రతి మహిళా మహిళా సంఘంలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో 506 మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ లో ఇల్లు లేని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా చూడాలని తెలిపారు. పట్టణం కాలుష్యం లేకుండా పచ్చదనంతో ఉండాలని ప్రతి వార్డులో 500 మొక్కల చొప్పున నాటాలని హుస్నాబాద్ లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెల అవగాహన కల్పించాలనీ సూచించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ లో ప్రజా ప్రతినిధులు లేనందున వార్డు ఆఫీసర్లు ప్రజా ప్రతినిదులుగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్ సమస్య రాకుండా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో ఎక్కడైనా ఇళ్లలో గుంతలు ఉన్నాయో వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు.అక్కడ దోమలు నిల్వ ఉండి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారి హుస్నాబాద్ లోనే ఉంటూ కొత్తగా నిర్మించిన ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ ఉండేలా చూడాలని టాక్స్ వసూలు 100 శాతం అయ్యేలా చూసుకోవాలని తెలిపారు. 100 శాతం రెవెన్యూ కలెక్షన్ చేస్తున్న అధికారులను ప్రోత్సహిస్తామని సూచించారు. పర్యావరణాన్ని కాపాడడానికి దానిపై అవగాహన కల్పించాలని వినాయక చవితి సందర్భంగా ప్రముఖులకు మట్టి వినాయకుడు, మారేడు మొక్క, బట్ట సంచి పంపిణీ చేస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సిద్దిపేట జిల్లాలో మూడు ఐటీఐ ట్రైనింగ్ సెంటర్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నారని ఎవరైనా పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారు ఉంటే గుర్తించి వారికి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారికి శిక్షణ తర్వాత ఉద్యోగం కూడా వస్తుందని తెలిపారు ఆసక్తి ఉన్నవారు సెట్విన్ శిక్షణ తీసుకోవాలని సూచించారు. టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళి ఉద్యోగాలు చేసే వారు ఆర్థికంగా బాగుండేలా ఎవరైనా వెళ్లాలనుకుంటే తమ కార్యాలయాన్ని సంప్రదించేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉండి కుట్టు మిషన్ ద్వారా ఆర్థిక వృద్ధి సాధించాలనుకునే వారికి కుట్టు మిషన్ కు, వికలాంగులకు బండ్లు అవసరమైన వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ప్రతి వార్డులో తను ప్రత్యక్షంగా పర్యవేక్షించి పాదయాత్ర ద్వారా సమస్యలు తెలుసుకుంట అని తెలిపారు. సమీక్షా సమావేశంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య , ఎమ్మార్వోలు, ఎంపిడివోలు , ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి అధికారులు, వార్డు అధికారులు, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా భవన్ లో ఘనంగా తీజ్ ఉత్సవాలు

ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బంజారా భవన్ లో ఘనంగా తీజ్ ఉత్సవాలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా సేవలాల్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సంప్రదాయకంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తలపై గోధుమల మొలకల బుట్ట పెట్టిన బంజారా మహిళలు. అనంతరం బంజారా మహిళలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నృత్యం చేశారు. బంజారా సోదర సోదరీమణులకు రాం రాం తీజ్ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తీజ్ పండగ సందర్భంగా హుస్నాబాద్ కేంద్రంలో మన సంప్రదాయాలకు అనుగుణంగా బంజారా భవన్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకుంటున్నాం అన్నారు. ఇది సంప్రదాయాలకు గిరిజన ఆచారాలకు సర్వేజన సుఖినోభవ సమాజంలో అందరం బాగుండాలి సేవలాల్ మహరాజ్, మేరీమా యాడి ఆశీర్వాదంతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలన్నారు. గోధుమలు 9 రోజులు నానబట్టి పూజలు చేసి ఆచారంగా జరుపుకునే కార్యక్రమం ఈ తీజ్ ఉత్సవం అన్నారు. ఈ ఆచారం మన అందరి విశ్వాసం ప్రజల సంక్షేమం కొరకు జరిగే కార్యక్రమం అన్నారు. తెలంగాణ మొత్తం ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పాడి పంటలతో, మంచి సమృద్ధి వర్షాలతో వాతావరణం ప్రకృతి సహకరించి, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని సేవాలాల్ మహరాజ్ ను మెరీమాయాడ ను ప్రార్థిస్తున్న అని తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు. 1978 లో ఇందిరా గాంధీ గిరిజనుల అభ్యున్నతి కి ఎస్టీ హోదా ఇవ్వాలని కల్పించారన్నారు. గిరిజనుల్లో అభివృద్ధిలోకి వచ్చినవారు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు, ఆర్థికంగా బలంగా ఉన్నవారు మన వర్గాల్లో ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్నవారికి సహకారం చేసుకోవాలన్నారు. మీ వర్గాల సహకారానికి మీరంతా ఒక కూటమిగా ఉండాలన్నారు. విద్యా కటాక్షం,లక్ష్మీ కటాక్షం ఉన్నవాళ్ళు పెదవాల్లకి అండగా ఉండాలన్నారు. శాసన సభ్యుడిగా అయ్యే ముందు సంఘం నిర్మాణ బాధ్యత నాదని చెప్పా 45 లక్షలు ఇచ్చాం, రోడ్డు వేశా, విద్యుత్ స్తంభాలు వేశా భవనం పూర్తి చేసే బాధ్యత నాది అన్నారు. కొంత ఆర్థికంగా ఉన్నవాళ్ళు మనదంట్లో పేదలకు అండగా ఉండాలన్నారు. దానిని కూడా రాజకీయంగా చేస్తున్నారు దానికి బాధపడుతున్న అన్నారు. 10 ఏళ్లలో ఏం చేయనివారు మరో 3 ఏళ్లలో వచ్చి చేస్తామని అంటున్నారు బాధ అనిపించింది అన్నారు. మెరీమాయాడ, సేవాలాల్ మహరాజ్ ఆశీర్వాదంతో మీకు అండగా ఉండి కార్యక్రమాలు పూర్తి చేస్తా అన్నారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.